మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 21 మే 2024 పేజీలు 8

- రూ॥ 34 లక్షల నిధుల దుర్వినియోగం
- నలుగురు ఉద్యోగుల పాత్ర
- బ్రేయిన్‌స్ట్రోక్ ఛైర్మన్‌కు టిఎ, డిఎల చెల్లింపులా ?
- డిసిసిబి బ్యాంక్‌లో వెలుగు చూసిన అక్రమాలు

## కలవరపెడుతున్న కంప్యూటర్ల కొనుగోలు

# కుంభకోణం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో అవినీతి అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఇక్కడ జరిగిన కంప్యూటర్ల కొనుగోలు కుంభకోణం బ్యాంక్ అధికారులను కలవర పెడుతున్నాయి. ఈ వ్యవహారంలో రూ॥ 34 లక్షలు దుర్వినియోగం అయినట్లు తెలుస్తుంది. నిధుల దుర్వినియోగంకు సంబంధించి బ్యాంక్ నలుగురు ఉద్యోగులను బాధ్యులను చేస్తూ వారికి మెమోలు జారి చేస్తున్నట్లు తెలుస్తుంది. బ్రేయిన్‌స్ట్రోక్‌తో కోమాలో ఉన్న జిల్లా సహకార బ్యాంక్ ఛైర్మన్ చిట్యాల నిజాం పాషాకు బ్యాంక్ అధికారులు ఆ పిరియేడ్‌లో టిఎ, డిఎలు చెల్లించడంతోపాటు గౌరవ వేతనం, డిజిల్ బిల్లులు, ఫూడ్ ఛార్జీలు ఇతరత్ర ఖర్చులు చెల్లించాలనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదేవిధంగా డిసిసి బ్యాంక్ ప్రధాన ద్వారం ఉన్న కంపౌండ్ వాల్ నిర్మాణంలో కూడా నిబంధనలు అతిక్రమించారాని అనే ఆరోపణలు ఉన్నాయి. కంప్యూటర్ల కుంభకోణంలో దుర్వినియోగం అయిన 34 లక్షలు రికవరి చేసేందుకు అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మూడు సంవత్సర క్రితం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చేసిన కంప్యూటర్ల కొనుగోల్లో అవినీతి జరిగి 34 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయి అని ప్రస్తుత బ్యాంక్ సిఈఓ లక్ష్మయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన టియస్ క్యాబ్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో అవినీతి జరిగి ఎవరి చేతులు తడిచాయో, ఎవరి జేబుల్లోకి నిధులు వెళ్ళాయో, వాహనాలు ఎవరు కొనుగోలు చేశారో అనే విషయంపై బ్యాంక్ ఉద్యోగుల్లో చర్చ జరుగుతుంది. ఈ కంప్యూటర్ల కుంభకోణంలో కంప్యూటర్లు సప్లై చేసిన ఏజెన్సిని నామమాంత్రంగానే విచారించకుండానే ఒక్క మెమో కూడా జారి చేయకపోవడం కొసమెరుపు. ఒకవేళ వాటి పనితీరు సరిగ్గా లేకపోతే కంప్యూటర్లును రిటర్న్ చేసి ఆ ఏజెన్సి నుండి డబ్బు రికవరి చేసే వీలు ఉన్నప్పటికిని బ్యాంక్ అధికారులు ఎందుకు ప్రయత్నించలేదు అని అనుమానం కలుగుతుంది. ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగానే అవినీతికి ఆస్కారం ఎర్పడిందని తెలుస్తుంది. డిసిసిబి ఛైర్మన్ పాత్రపై అనుమానాలతో బ్యాంక్ ఉన్నత అధికారులకు ఐజ సింగిల్ విండో ఛైర్మన్ పోతుల మధుసుధన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఉద్యోగులను ఉద్దేశ్య పూర్వకంగా బలిచేసి డబ్బులు కాజేసిన వారిని వదిలి ఇప్పుడు ఆ నాలుగురు ఉద్యోగుల నుండి లక్షలాది రూపాయలు వడ్డీతో సహ వసూలు చేయాలని బ్యాంక్ అధికారులు చూడడం విచారకరం. అప్పటి సిఈఓ ప్రకాశ్ చేసిన తప్పుల మీద తప్పులకు శిక్ష వేయడంతో ఆయన తన ఉద్యోగాన్ని కోల్పోవలసి వచ్చింది. అదేవిధంగా ముగ్గురు అధికారులు కూడా శిక్ష అనుభవిస్తున్నారు. దుర్వినియోగం జరిగిన 34 లక్షల రూపాయాలను తిరిగి చెల్లిస్తాము అని ఒక్కరు క్లారిటీ ఇచ్చిన దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో ఉంచడం గమనార్హం. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచిన డిసిసిబి కంపౌండ్ వాల్ నిర్మాణ బిల్లులు ఈ మధ్య కాలంలోనే ఫైనలైజ్ చేసినట్లు తెలుస్తుంది. అయిన వారికి అరిటాకుల్లో, కానివారికి పాత కంచాల్లో వడ్డించే పద్ధతిని బ్యాంక్ ఉన్నత అధికారులు వీడి అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలిన పలువురు కోరుతున్నారు.

# టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట మేజర్ న్యూస్ :** టిఎస్ స్థానంలో టీజీగా మార్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు ఏజెన్సీ పేర్లలో టీఎస్ బదులుగా టీజీగా మార్చాలని ఆయన తెలిపారు. జిఓలు,నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్నీ దీనిని అధికారులు పాటించాలని ఆదేశించారు. తెలంగాణ ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాల కు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు ఇకపైన 'టీఎస్' అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా 'టీజీ' అని మార్చుకునేల మే 30 వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే అబ్రివేషన్ వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టెమెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన అటానమస్ సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు. దీంతో

మిగతా 2లో

# మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పోస్టులకు ఎంపిక







**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు వివిధ పోస్టులకు వచ్చిన దరఖాస్తుల నుంచి అర్హులైన అభ్యర్థులను నిబంధనల ప్రకారం ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ (స్థానిక సంస్థలు) తెలిపారు. సోమవారం గద్వాలలోని పాతఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా పోస్టులకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశాల మేరకు అధికారులు అభ్యర్థులను లాటరీద్వారా ఎంపిక చేశారు. ఔట్ సోర్సింగ్ విధానంలో ఎంపిక చేసేందుకు మొత్తం 24 పోస్టులకు గాను 2,370 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇందులో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 11 ఉండగా 672 మంది, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు 9 కి గాను 1483 మంది, మూడు ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు 201 మంది, ఒక థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ తీయగాథియేటర్‌అసిస్టెంట్ పోస్టుకు ఉషారాణి ఎంపికైంది. ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు భవాని, సమ్రిన్ బేగం, ఎండి సమీర్ ఎంపిక య్యారు. డాటాఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు సులోచనరాణి, పూజిత, జయలక్ష్మి, హారిక, లక్ష్మి, శేఖర్‌రెడ్డి, సువర్ణ, యశోద, ప్రసాదరావు, శైలజ, భాస్కర్ ఎంపికయ్యారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు అనిత, సుందర్ రాజు, కళావతి, మంజుల, సుమలత, అన్వర్ భాష, పుష్పలత, ఉమలత, రేపల్లె జనార్ధన్ ఎంపికయ్యారు. జడ్పీ సీఈవో కాంతమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
21 మే 2024

## టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీఎస్ఆర్టీసీ తెలంగాణ స్టేట్ ఆర్టీసీతదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ ప్రత్యుత్తరాలుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ కోఆర్డినేషన్ కు రాతపూర్వకంగా యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టీఎస్‌కు బదులు టీజీగా మార్చి 26వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డిని కలిసిన గోకారం కాంగ్రెస్ నాయకులు



**చారకొండ, మేజర్‌న్యూస్:** గోకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గోకారం గ్రామ అభివృద్ధికోసం కృషి చేయాలని ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు కోరారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి శ్రీను, ఎండీ నిరంజన్, దామర్ల కృష్ణయ్య, డామర్ల రామకృష్ణ, దామర్ల మల్లయ్య, ఎర్ర రాజు, అంబేడ్కర్, పరుశరాం తదితరులున్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 31 వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశ దినకర్మ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని బండారు రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు ,చీర్ల సత్యం, విభూతి నారాయణ ,నందిమల్ల భువనేశ్వరి, లక్ష్మీ రవి యాదవ్ , జయసుధ మధు గౌడ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు, పజిల్, ఆదిత్య, శాంతన్న, సురేష్, కందికోట శ్రీను పాల్గొన్నారు.

## బాధితులకు చట్టప్రకారం న్యాయం అందించాలి - జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్



**గద్వాల మేజర్‌న్యూస్ :** సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఆదేశించారు, ఆయా ఫిర్యాదుల పై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో కుటుంబ తగాదాలకు సంబందించి -02. భూ వివాదాలు, గొడవలకు సంబందించి -06 భార్య భర్తల తగాదాలకు సంబందించి -02. అక్రమ రిజిస్ట్రేషన్ కు సంబంధించి-01 ఇతర అంశాలకు సంబంధించి-02 పిర్యాదులు వచ్చాయి.

## అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ స్మారక దినోత్సవం : డిఎంహెచ్ఓ జరీనా






**దేవరకద్ర మేజర్ న్యూస్ :** హెచ్ఐవి, ఎయిడ్స్ తో చనిపోయిన వారిని వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియజేసే సామాజిక బాధ్యత మన అందరిపై ఉందని ఎంబిడిఓ కోర్ స్వచ్ఛంద నిర్వాహకులు, డిఎంహెచ్ ఓ జరీనా తెలిపారు. ప్రతి సంవత్సరం మహబూబ్ నాగర్ జిల్లా కేంద్రంలో మే మూడవ ఆదివారం నిర్వహించుకునే అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినం కార్యక్రమంలో ఈ సందర్భంగా వివరిస్తూ సమాజములో హెచ్ఐవి, ఎయిడ్స్ వలన కలిగే శారీరక, సామాజిక ఆర్థిక నష్టాలపై అవగాహన కలిగి, వ్యాధి వచ్చిన తర్వాత బాధ పడేకంటే ఎయిడ్స్ బారిన పడకుండా జీవిద్దామని సూచించారు. క్యాండీల్స్ లైట్ డే అనేది హెచ్ ఐవి, ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి, ఒక ఆశ కిరణంగా పనిచేయడానికి ఉద్దేశించబడిందని, వీరు వివక్షను ఎదుర్కొని శక్తి వంతులుగా, గౌరప్రదమైన జీవితం సమాజములో గడపటానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. చేయి చేయి కలిపి సామాజిక బాధ్యతతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు హెచ్ ఐవి ఎయిడ్స్ రహిత సమాజంగా మరెందుకు బాగా ఉపకరిస్తుందని ఎయిడ్స్ తో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ, ఎయిడ్స్‌తో. జీవిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులు పడే బాధను నయం చేయాలని ఆసిస్తూ జిల్లా కేంద్రంలోని పురవీదులగుండా ఎయిడ్స్ క్యాండీల్ లైట్ సైలెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి డి ఎం హెచ్ ఓ జరీనా, జిల్లా వైద్య బృందం, ఓ ఆర్ లక్మి, ఆశ, పీ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలు నిర్వహించిన తూనికలు కొలతల అధికారులు






**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తూనికలు కొలతల అధికారులు సోమవారం జిల్లా కేంద్రంలోని పలు వ్యాపార కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు.జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మే 20 వరల్డ్ లీగల్ మెట్రాలజీ డేను పురస్కరించుకొని తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కూరగాయల దుకాణాలు, చికెన్ షాపులు,పెట్రోల్ బంక్‌లలో తనిఖీలు నిర్వహించి నాలుగు కేసులు నమోదు చేసినట్లు తూనికలు కొలతలశాఖ జిల్లా అధికారి సత్యనారాయణ తెలిపారు. వాహనాలలో పెట్రోల్ నింపుకునే ముందు వినియోగదారులు జీరో రీడింగ్ చూసుకోవాలని, కొలతలలో ఏదైనా తేడా కనిపిస్తే తమ డిపార్ట్మెంట్ చే సరిచేసి పెట్రోల్ బంకులలో ఉంచిన ప్రామాణిక కొలతల పరికరాలతో సరిచూసుకోవాలని ఆయన అన్నారు. తనిఖీ చేసిన వారిలో తూనికలు కొలతల సిబ్బంది ఉన్నారు.

## మనిషి ఉన్నత లక్ష్యాలను చేరాలంటే అందుకు మంచి అలవాట్లకు జీవితంలో అలవరచుకోవాలి - జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్







**గద్వాల మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాలను ఎన్నుకొని ప్రణాళికతో చదువుతూ ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు పోలీస్ సిబ్బంది, అధికారుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు 10వ, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో పాస్ అయిన సందర్భంగా వారిని జిల్లాఎస్పి అభినందించి, జీవితంలో ఉన్నత స్థితికి చేరాలంటే మనం మంచి అలవాట్లను ఎలా అలవరచుకోవాలి అనే అంశాలకు సంబందించి మిచ్ ఆల్బమ్ రచించిన ట్యూస్డేస్ విత్ మొర్రి జేమ్స్ క్లియర్ రచించిన అటామిక్ హబిట్స్ అనేబుక్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థుల గోల్స్‌ను అడిగి తెలుసుకొని భవిష్యత్‌లో మంచి లక్ష్యాలను సాధించేందుకు ఏలాంటి చదువులు అవసరం, ఏ విదంగా ముందుకు వెళ్ళాలో విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి మనిషి ఉన్నత లక్ష్యాలను చేరాలంటే అందుకు మంచి అలవాట్లకు జీవితంలో అలవరచుకోవాలి అని అందుకు ట్యూస్డేస్ విత్ మొర్రి, అటామిక్ హబిట్స్ బుక్స్ ఎంతగానో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. విద్యార్థులు ఆ బుక్స్ ను చదివీ మంచి అలవాట్లను అలవరచుకోవాలి అని అన్నారు, ఎవరూ కూడా చదువులో మార్కులు తక్కువ వచ్చాయని బాధ పడాల్సిన అవసరం లేదని, ఏ సబ్జెక్టు లో అయిన మార్కులు తక్కువ వచ్చిన అదే సబ్జెక్టు ను మళ్లీ మళ్లీ సాధన చెయ్యాలని తప్పకుండా అనుకున్న మార్కులు సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ లాంగ్వేజ్ పై పట్టు సాధించాలని, అది భవిష్యత్ చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లి తండ్రులు కూడా పిల్లలకు చదువు విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని తద్వార వారు లక్ష్య సాధనను చేరేందుకు సులభతరం అవుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పిల్లలను బాగా చదివించి వారికి మంచి భవిష్యత్తు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 10వ, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పూర్తి అయిన పోలీస్ కుటుంబాల పిల్లలు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ ఆకస్మిక మరణం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** కొండాపూర్ గ్రామానికి చెందిన కావటి వెంకటయ్య (63) ఉపాధి హామీ పనులకు వెళ్ళి చాతిలో నొప్పి వస్తుంది అని తిరిగి ఇంటికి వచ్చి ఆకస్మిక మరణం చెందిన సంఘటన కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.వెంకటయ్య రోజు వారిగా ఉదయం పూట 7గంటలకు వెళ్లి రెండు గంటల పాటు పని పూర్తి చేసుకుని తిరిగి వచ్చే వారు .ఈ రోజు కూడా అలాగే వెళ్లి పనిచేసే సమయంలో చాతిలో నొప్పి వస్తుంది అని చుట్టుపక్కల కూలీలకు తెలుపడం తో వెంటనే ఆసుపత్రికి తీసుకెల్దామనే లోపు ఇంట్లో కూర్చున్న దగ్గరే చనిపోయారు అని కుటుంబ సభ్యులు గ్రామస్థులు తెలిపారు.విషయం తెలుసుకున్న యంపీడీఓ శ్రీనివాస్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయినాథ్ గ్రామస్థులు శంకర్ ఆయన భార్య జంగమ్మ కూతురు బాలమణి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వెంకటయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

# మఖ్తల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా డీవీ చారి



**మక్తల్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా 2024-2025 సంవత్సరానికి డీవీ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్త శ్రీనివాస్ గుప్తా ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సీనియర్ సభ్యులు చంద్రకాంత్ గౌడ్, బి.కొండయ్య తదితరుల సమక్షంలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా డీవీ చారిని నూతన లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు డీవీ చారికి ధన్యవాదాలు తెలిపారు. జులై నెలలో నూతన అధ్యక్షుడిగా డీవీ చారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు అంబాదాస్ రావు, సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, ఎ.రవి కుమార్, అనుగొండ శ్రీనివాసులు, వీరేశం, కోళ్ళ వెంకటేష్, సత్యాంజనేయులు , గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, ఆడెం శ్రీనివాస్, కట్టా వెంకటేష్, అంజిరెడ్డి, రాకేశ్ , సాయి జ్యోతి వెంకటయ్య, సుజాత టీచర్, అరుణ టీచర్, జయశ్రీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికీ అప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికీ అప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సీఎం ఆఫీస్ నుండి వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు అప్లోడ్ చేయాలని 300 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వచ్చిన అప్లికేషన్లను అభ్యర్థులకు పర్సనల్గా సమస్య పరిష్కారం అయ్యింది కానిది మెసేజ్ ద్వారా తెలపాలన్నారు. ఈరోజు దరఖాస్తులు క్లియర్ చేయాలన్నారు. ఆర్టిఐ ఆక్ట్ దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని క్లియర్ చేయాలన్నారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చారకొండ, మేజర్ న్యూస్,** మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన ఎలిమినేటి బన్నీ ఆనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం హైదరాబాద్ లోని ఉస్మానియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మృతి చెందిన బన్నీ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.13,500 ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాధగోని సాంబయ్యగౌడ్, పర్వతాలు, పెద్దయ్య, సొప్పరి పర్వతాలు, శంకర్, పెద్ద వెంకటయ్య, సొప్పరి వెంకటయ్య, గడ్డమీది శ్రీను, కొత్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన ఫ్యాన్స్





**ఐజ మేజర్న్యూస్:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా జోగులాంబ గద్వా ల జిల్లా అయిజ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎన్.కృష్ణా రెడ్డి (జిల్లా జనరల్ సెక్రెటరీ). ఎన్ చంటి రెడ్డి (ఐజ యూత్ లీడర్) డాక్టర్ కిషోర్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షులు ముదిరాజ్ చిరు వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబి రాన్ని ఏర్పాటు చేశారు ఈ రక్తదాన శిబిరా నికి అనేకమంది ఎన్టీఆర్ ఫ్యాన్స్ వచ్చి రక్తదానం చేయడం జరిగింది. అలాగే జూనియర్ ఎన్టీఆర్ ఆరోగ్యంగా ఉండాలని మరెన్నో సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీయాలని కోరారు. అనంతరం రక్తదాన శిబిరం చేసిన ఫ్యాన్స్ కు సర్టిఫికెట్లు వారు అందజేశారు.

# జీవో నెంబర్ 361 ప్రకారం బిఎల్ఓలకు ఎన్నికల పారితోషకాన్ని చెల్లించాలి

## - జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి జీవో నెంబర్ 361 ప్రకారం బిఎల్ఓ లకు ఎన్నికల పారితోషకాన్ని ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు( బిఎల్వోలు) మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఐ రామస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2008 నుండి బిఎల్వోలుగా విధులు నిర్వహిస్తున్న ఈ అదనపు పనికి ప్రభుత్వము నెలకు 250 రూపాయలు ఇస్తామని జీవో జారీ చేసిందని అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సరానికి 2000 లేదా 3000 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినప్పుడు పది రోజులు అంగన్వాడీ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ సాయంత్రం లేదా ఉదయము ఇంటింటికి తిరిగి పోలింగ్ చిట్టీలు పంపిణీ చేసి పోలింగ్ తేదీ రోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విధులు నిర్వహిస్తే కేవలం 250 రూపాయలు ఇచ్చారని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఓపిఓలకు పిఓలకు ఏపీవోలకు బిఎల్ఓ లకు ఇంత ఇవ్వాలని 361 జీవో జారీ చేశారని అందులో బిఎల్ఓలకు ఉన్న పారితోషకం 600 రూపాయలు ఉండగా మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి గద్వాల, వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాలలో విధులు నిర్వహించిన బిఎల్ఓ అదే రోజు సాయంత్రమే 600 రూపాయలు నగదు చెల్లించారని నాగర్ కర్నూలు జిల్లాకు వచ్చేటప్పటికి 300 రూపాయలు మాత్రమే అకౌంట్లో వేశారని అన్నారు. అన్ని జిల్లాల్లో చెల్లించిన మాదిరిగా చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి చంద్రకళ, మండల నాయకురాలు సుకన్య, అక్బరీ, రేవతి, మంజుల, వి సుజాత, కే మంజుల, రామచంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : డీఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేటటౌన్, మేజర్న్యూస్:** సోమవారం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 04 మంది బాధితులు డిఎస్పీ ని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి అని సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించ డానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు, నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు, రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలని సూచించారు, ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో పనితీరు ను మెరుగుపరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఎస్సైలు క్రమంతప్పకుండా విధుల్లో ఉన్న అధికారులతో ముఖాముఖి సంభాషిస్తూ పరిస్థితులను తెలుసుకుని చర్యలు తీసుకోవాలన్నారు, బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

## సినీ నటుడి జన్మదినం సందర్భంగా జమ్ములమ్మ ఆలయంలో పూజలు





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని ఎన్టీఆర్ ఫ్యాన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ జమ్ములమ్మ ఆలయంలో నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది పేద ప్రజలకు పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 200 మంది చిన్నారి పేషంట్లకు, డెలివరీ పేషెంట్స్ కు పండ్లు, బ్రెడ్ వాటర్ బాటిల్ అందజేశారు. హాస్పటల్లో రక్తం కొరత ఉందని తెలుసుకొని పలువురు ఎన్టీఆర్ సభ్యులు, రక్తదానం చేశారు. హాస్పిటల్స్ సూపరెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, చిన్నపిల్లల వైద్యులు శ్యామ్, ప్రదీప్ సాక్సోనీ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమానులు అంటే అభిమానం లో కేవలం బ్యానర్లు ఫ్లెక్సీలు, పబ్లిసిటీలు కాదు ప్రజాసేవకు పేద ప్రజలకు అండగా నిలిచే విధంగా ఎన్టీఆర్ అభిమానులు ఈ విధంగా గద్వాలలో ఎన్టీఆర్ పేరు మీద అనేకమైన సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో జోగులాంబ గద్వాల జిల్లా లో పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి ఒక్క ఎన్టీఆర్ అభిమానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, వీరేష్, సుభాన్, కృష్ణారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ రమేష్, నవీన్, దయ, ఈశ్వర్, పరిష తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన ఎంపీవో వెంకటేష్





**చారకొండ, మేజర్న్యూస్:** గ్రామాల్లో పంచాయతీ రికార్డులను పంచాయతీ కార్యదర్శులు విధిగా నిర్వహించాలని ఎంపీవో వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని జూపల్లి, తిమ్మాయిపల్లి, సారంబండతండాల్లో ఎంపీవో వెంకటేష్ రికార్డులు, నర్సరీలు, కంపోస్ట్ షెడ్డులను పరిశీలించారు. ఎంపీవో మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామాల్లో సిజన్ వ్యాధులు రాకుండ పారిశుద్ధ పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. నర్సరీలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.అలాగే చనిపోయిన మొక్కల స్థానంలో బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలు అధికంగా వచ్చే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో  పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, కృష్ణకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు విక్రయించాలి

**- మండల వ్యవసాయ శాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్**



**చారకొండ, మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మాలని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుసేన్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఫర్టిలైజర్ డీరర్లకు సమావేశం నిర్వమించారు. ఈసందర్భంగా ఏవో చిన్న హుసేన్ యాదవ్ మాట్లాడుతూ వానకాలం ప్రారంభం అవుతున్నందున డీలర్లు విత్తనాలు, ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మాలని అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో రిజిస్టర్, బిల్ బుక్కులు సర్టిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు రైతులకు అమ్మినప్పుడు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. బిల్లులపై డీలర్ సంతకంతో పాటు రైతుల సంతకాలు తప్పనిసరిగా వుండాలని చెప్పారు. ఫర్టిలైజర్ స్టాక్ వచ్చిన వెంటనే పోస్ట్ మెషిన్లో ఎంటర్ చేయాలని అన్నారు. సమావేశంలో ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# చికెన్ గున్యా డెంగ్యూ రాకుండా ఉండాలంటే డ్రై డే తప్పనిసరి : డాక్టర్ శివకాంత్



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** సాధారణంగా వర్షాకాలం వచ్చింది అంటే జ్వరాలు కూడా వెంటాడుతాయి ముఖ్యంగా చికెన్ గున్యా డెంగ్యూ లాంటివి భయపెడుతాయి వాటి నుంచి కాపాడుకోవాలి అంటే డ్రైడే పాటించాలని డాక్టర్ శివకాంత్ అన్నారు. మండల కేంద్రంలోనీ ఆస్పత్రిలో చికెన్ గున్యా డెంగ్యూపై వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది శిబిరంలో 13 మందికి రక్త సేకరణ చేసి వాటిని మహబూబ్నగర్ చికెన్ గున్యా పరీక్షలకు ఐడిఎస్‌పికి పంపించడం జరిగింది. వైద్య శిబిరంలో 46 మందికి తగిన మాత్రలు ఇవ్వడం జరిగిందని ఇందులో జ్వరంతో ముగ్గురు బాడీ పెయింట్స్‌తో 25 మంది చూపించుకోవడం జరిగిందనీ వారికి తగిన మందులు ఇచ్చామని అలాగే ఏరియా అంతా కూడా ఫీవర్ సర్వే చేయడం జరిగింది ఎవరు కలప చెందవలసిన అవసరం లేదని అవసరం ఉన్న మందులు ఉన్నాయని డాక్టర్ శివకాంత్ తెలిపారు అదేవిధంగా కీళ్ల నొప్పులు జ్వరం వచ్చిన ఏరియాలో డోర్ టు డోర్ విజిల్ చేయడం జరిగిందన్నారు. డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నమ్మ సి హెచ్ ఓ రాము ఫార్మసిస్ట్ శివకుమార్ ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్ హెల్త్ అసిస్టెంట్ దేవయ్య జంగయ్య సంపత్ కుమార్ గీత ఆశ వర్కర్లు చిన్నమ్మ విజయలక్ష్మి సుజాత శారద అంజమ్మ పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మర్రికుంట 9వ వార్డుకు చెందిన రైతు అధ్యక్షులు చీర్ల శాంతన్న ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ చికిత్స పొందారు. విశ్రాంతి తీసుకుంటున్న శాంతన్న నివాసానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కుని, త్వరగా కోలుకోవాలని మనోధైర్యమిచ్చారు. అదేవిధంగా 9వార్డు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ గౌడ్ ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరమార్శించారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, దేవర్ల నరసింహ, మాధవ్ రెడ్డి, జాతృనాయక్, మర్రికుంట శ్రీను, గోవర్దన్ సాగర్, బాలకృష్ణ, చిట్యాల రాము, బాబు నాయక్, చందు నాయక్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగం అందరికి సమాన అవకాశాలు కల్పించింది

**- అసంఘటిత కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ**

**- లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతి గౌడ్**



**నారాయణపేట,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో సోమవారం నారాయణ పేట మండలంలోని పేరపల్ల గ్రామంలో అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు వారి హక్కులు అసంఘటిత కార్మికుల ప్రధాన లక్షణాలు, ప్రాముఖ్యత, సమానత్వపు హక్కు స్వాతంత్ర్యపు హక్కు, దోపిడిని నివారించే హక్కు, మతస్వాతంత్రపు హక్కు, సాంస్కృతిక, విద్యాహక్కులు, రాజ్యాంగ పరిహారపు హక్కు, ఆస్తిహక్కు – ప్రాథమిక హక్కు, ఈ హక్కులు చాలా ప్రధానమైనవని చెప్పారు. విమర్శాత్మక విశ్లేషణ, కార్మికులకు సామాజిక భద్రతా ప్రయోజనాలు లేకపోవడం, గ్రామీణ పేదరిక నిర్మూలన, పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం పర్యావరణం, చట్టాలు, నియమాలు, పథకాలు – అసంఘటిత రంగం, భారతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక సంఖ్యలో అనధికారిక లేదా అసంఘటిత శ్రామిక ఉద్యోగాల ఉనికిని కలిగి ఉంటుందని, రాజ్యాంగం అందరికి సమాన అవకాశాలు కల్పించిందని తెలిపారు. లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. రైతుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు నష్టపోయిన నష్టపరిహారాన్ని పొందే హక్కు రైతుకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు రైతులకై ప్రత్యేకించి చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. సైబైర్ నేరాలు, హెల్ప్ లైన్స, టోల్ ఫ్రీ నంబర్స్ తదితర అంశాలపై, వివరించారు. గవర్నమెంట్ నుంచి గుర్తింపు కార్డులు, రేషన్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, హెల్త్‌కార్డ్స్ గురించి తెలియచేశారు, లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, ఉచిత న్యాయవాదిని ఎలా పొందాలి అని వివరించారు. రైతులు మందులు కొనుగోలు చేసేటపుడు లైసెన్స్ వున్నా షాప్ లో మాత్రమే కొనుగోలు చెయ్యాలని, భూసార పరీక్ష పంటలకు రక్ష, ధ్రువీకరించిన విత్తనాలకు దృఢమైన పంట, రైతుబంధు రైతు బీమా రైతు కుటుంబాలకు భరోసా, పంట మార్పిడి చేయు అధిక దిగుబడి తీయు, సమగ్ర సర్వ రక్షణ పంటలకు శ్రీరామరక్షణ, మెట్ట సేద్యానికి వైద్యం కౌటురు సేద్యం, ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల. కోసం రైతు బంధు కిసాన్. సమ్మాన్ యోజన పథకాలు ఉన్నాయని కనీసం మద్దతులాంటి ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందారని వారు కోరారు, నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగు చేసే విధానం,. రైతు బందు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ , రైతు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. రైతులు వాడే ఎరువులను మరియు పంట నష్టాలను మరియు నకిలీ. విత్తనాల నుంచి ఎలా సంరక్షించాలని వాటి ఉపయోగాల గురించి. తెలియజేశారు. చలికాల%శీ% లో పంట పొలాలకు జింక్ లోపం కనబడుతుందని, ఒక ఎకరానికి 2 కేజీ ల జింక్ సల్ఫేట్ వాడాల్సి వస్తుందని చెప్పారు. రైతుల కోసం కొన్ని చట్టాలు సాక్షం చట్టం, భారత సురక్ష చట్టం అని కొన్ని చట్టాలు వున్నాయని అగ్రికల్చర్ చట్టాలలో న్యాయ సేవ వ్యవస్థలో రైతులకు వినియోగ రక్షణ చట్టం అని వుందని, పారదర్శకంగా అందరికి హక్కులు వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రటరీ అంజి, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రసాద్, పోలీస్ అధికారి కతలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల పాద పూజ..

**- ఐక్యత ఫౌండేషన్ ఎక్సూక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి**





**వెల్దండ.** మండల కేంద్రంలోనీ కేజీబీవి పాఠశాలలలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో శృతిలయ కల్చరర్ అకాడమి.వందేమాతరం ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరంలో నిర్వహించిన తల్లి తండ్రుల పాద పూజ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లితండ్రులు మనల్ని కని పెంచిన ప్రత్యక్ష దైవాలనీ వారిని మించిన దైవం ఈ లోకంలో లేదన్నారు. వాళ్ళకి పాద పూజ చేసే భాగ్యం కలగడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రమేష్ నాయక్. మల్లేష్, రఘు, రవి, లక్ష్మణ్, యూసుఫ్ బాబా, శేఖర్, భాస్కర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ స్టూడెంట్స్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యదర్శిగా అశ్విని నవదీప్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐయంఎ) అనుబంధ విభాగమైన మెడికల్ స్టూడెంట్స్ నెట్ వర్క్ (యంయస్ఎన్) రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్‌నగర్‌కు చెందిన వైద్య విద్యార్థి అశ్విని నవదీప్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ పి. కాళి ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.విజయ్ రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ లు యంయస్ఎన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐయంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళి ప్రసాద్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మెడికల్ స్టూడెంట్స్ వర్క్ (యంయస్ఎన్) రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్‌నగర్‌కు చెందిన అశ్విని నవదీప్ నియామకం కావడం అభినందనీయం. హన్మకొండలోని కాకతీయ మెడికల్ కళాశాలలో యంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మెడిసర్కిల్ కో ఆర్డినేటర్‌గా, కాకతీయ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ల సంఘం (జూడా) జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వైద్య విద్యార్థుల సమస్యల సాధనలో చురుకైన పాత్ర పోషిస్తున్న నవదీప్‌ను ఐఎంఎ రాష్ట్ర నాయకత్వం గుర్తించి యం యస్ ఎన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

***-నిరంతరం శ్రమిస్తా – నవదీప్..*** రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తానని రాష్ట్ర మెడికల్ స్టూడెంట్స్ వర్క్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన అశ్విని నవదీప్ అన్నారు. వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఐయంఎ సహకారం, యంయస్ఎన్ కమిటీ సమన్వయంతో ఉన్నతాధికారులకు ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులకు ప్రాతినిధ్యం చేస్తూ వాటి పరిష్కారం కోసం తనదైన శైలిలో కృషి చేస్తానని అన్నారు. ఐయంఎ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. కాగా తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ విజయ్ రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్‌లకు ఈ సందర్భంగా నవదీప్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా అశ్విని నవదీప్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం కావడం పట్ల పలువురు వైద్య విద్యార్థులు అభినందలు తెలియ జేస్తూ హర్షం వ్యక్తం చేశారు

# ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - అడిషనల్ ఎస్.పి రామదాసు తేజావత్



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ ఎస్.పి రామదాసు తేజావత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఇంచార్జీ ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లానలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి పరస్పర గొడవలు 06 ఫిర్యాదులు, భార్యాభర్తల ఫిర్యాదులు 04 ఫిర్యాదులు, భూ తగాదా ఫిర్యాదులు 04 ఫిర్యాదులు మొత్తం 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఎదుట్ల గ్రామానికి చెందిన గుణ కంటి కృష్ణయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి మేఘున అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుణకంటి కురుమూర్తి తండ్రి గుణకంటి కృష్ణయ్య మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవని విష్ణువర్ధన్, జే మధు ఎన్ విష్ణు చిన్న రాములు నాగ శషి రవి సి మల్లయ్య హొటల్ రాములు ఎర్రల పెద్ద రాములు గుణగంటి అంజి తదితరులున్నారు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ సాయితేజ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం గ్రామానికి చెందిన రూప అనే గర్భిణీ స్త్రీ డెలివరీ కోసం వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో అడ్మిట్ అవ్వగా ఆమెకు ఎ-పాజిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధారించడంతో వనపర్తి జిల్లాలో ఎక్కడ బ్లడ్ దొరకకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ వెంటనే స్పందించి స్నేహితుడు శివకుమార్, బిపాజిటివ్ ఉదయ్‌తో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేపించి గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా చైర్మన్ సాయి తేజ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని యువతీ యువకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ, శివకుమార్,ఉదయ్,నవీన్ పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

## - మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి బీడు భూములుగా మారిన 10వేల ఎకరాలు

## - శిథిలావస్థలో ఉన్న ఎత్తిపోతల పథకాలను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి






**మదనాపురం,మేజర్ న్యూస్ :** పదేళ్ళ అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి విమర్శించారు. సోమవారం మదనాపురం మండలంలోని రామన్ పాడ్ ఎత్తిపోతల 1, రామన్ పాడ్ ఎత్తిపోతల 2, శంకర్ సముద్రం ఎత్తిపోతల, సరళ సాగర్ ఎత్తిపోతల, కురుమూర్తి రాయ ఎత్తిపోతలను, వాటి కింద ఉన్న మోటార్లను స్థానిక రైతులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మాజీ ఎమ్మెల్యే రైతాంగంపై చూపిన నిర్లక్ష్యం కారణంగా 10వేల ఎకరాలు బీడు భూములుగా మారాయని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు, వాటి కింద మోటర్లు శిథిలావస్థకు చేరాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి, మోటార్లకు రిపేర్లు చేయించి, అవసరమైన చోట్ల కొత్త మోటర్లు అమర్చి, ఆయకట్టు రైతాంగానికి నీరందిస్తామని ఆయన రైతాంగానికి భరోసా ఇచ్చారు. వీటితోపాటు గత ప్రభుత్వంలో నామమాత్రంగా ప్రారంభించిన పేరూరు ఎత్తిపోతలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించి, ఆయకట్టు రైతులకు అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా తాగునీటి అవసరాల కోసం తమ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి జూరాల కు 1 టీఎంసీ నీటిని విడుదల చేయించుకున్నామని, ఇది తమ ప్రభుత్వం నిబద్ధత అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జియంఆర్ కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న , వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ , సీనియర్ నాయకులు ఎల్విడి ఎంపిటిసి కురుమన్న, వడ్డె రాములు, గోపి స్వామి, హనుమాన్ రావు, మెకానిక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ టైక్వాండో క్రీడలపట్ల అప్రమత్తంగా ఉండాలి

## - విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్స్ చెల్లవు - బాబులాల్






**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** టైక్వాండో క్రీడకు సంబంధించిన టెక్నికల్ అఫీషియల్స్, రిఫ్రీస్ మరియు సీనియర్ క్రీడాకారులకు గద్వాలలో ఈనెల 19 నుండి నిర్వహిస్తున్నటువంటి రిఫ్రీస్ క్లినిక్ ఎండ్ సెమినార్, రాష్ట్రంలో గుర్తింపు లేనటువంటి టైక్వాండో సంఘం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ ఒలంపిక అసోసియేషన్ మరియు ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ అదే విధంగా మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే గుర్తింపబడిన ఏకైక సంఘం "తెలంగాణ టైక్వాండో అసోసియేషన్" అధ్యక్షులు- సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి- ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు-మాస్టర్ జె బాబులాల్ సంబంధించినటువంటి సంఘానికి అన్ని విధాల గుర్తింపు కలిగిన సంఘం కావున అక్కడ నిర్వహించేటటువంటి సెమినార్కు ఎలాంటి అర్హతలు కానీ నిబద్ధత లేదని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాంటి వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర సంఘ అధ్యక్ష కార్యదర్శుల ఆదేశానుసారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టైక్వాండో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ జె బాబూలాల్ తెలిపారు. క్రీడాకారులను క్రీడా ప్రేమికులను మరియు రెఫ్రిస్ ట్రైనింగ్ తీసుకుంటున్నటువంటి సెమినార్లో పాల్గొంటున్న అందరికీ వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వారు నిర్వహించే ఏ కార్యక్రమమైనప్పటికీ ఎలాంటి టోర్నమెంట్లకు వారు ప్రధానం చేసేటటువంటి సర్టిఫికెట్లకు స్పోర్ట్స్ కోటా కింద ఎలాంటి గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం కానీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కానీ తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కానీ గుర్తింపునివ్వదు క్రీడాకారులను రెఫరీస్ ను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.

# రైతులు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా వచ్చే పండ్లతోటల పెంపకం చేయాలి

## - ఎంపిడిఓ సత్యపాల్ రెడ్డి



**వెల్దండ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే పంట తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జతీయ ఉపాధి హామీ పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో సభ్యులై ఉండి కుటుంబానికి 5 ఎకరాల లోపు భూమి కలిగి, నీటి సౌకర్యం కలిగిన రైతులకు పండ్ల తోటల పెంపకం కొరకై దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో రైతులకు ఫామ్‌ఫండ్ నిర్మించుకొనుటకై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సంవత్సరం హరితహారం కార్యక్రమం కొరకై 1లక్ష 62000 వేల మొక్కలు నాటుటకై అంచనాలు తయారు చేయలను ఈ జీ ఎస్ సిబ్బంది ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఓ ఈశ్వర్ జి. ఈసీ దేవేందర్. టెక్నికల్ అసిస్టెంట్లు రాజ్ కుమార్. లక్ష్మీదేవి. శివలీల సత్యనారాయణ. లింగస్వామి. ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో గ్లోబల్ ఐకాన్ అవార్డ్ అందుకున్న బొగ్గారపు బ్రహ్మానందం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విశ్వ జననీ ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం – 2024 గ్లోబల్ ఐకాన్ అవార్డును రవీంద్రభారతిలో సోమవారం అందుకున్నారు. మంజునాథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ ఒకులాభరణం కృష్ణమోహన్ లు బ్రహ్మానందం కు అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్లోబల్ ఐకాన్ అవార్డును అందుకున్న కళామ్మతల్లి ముద్దుబిడ్డ బ్రహ్మానందం చేస్తున్న కళా సేవలు అనిర్వచనీయమన్నారు. విశ్వ జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీవీ ,సినీ నటీనటులకు అవార్డులు అందజేయడం, కళాకారుల ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు అభినందనీయమన్నారు. పండుగల వేళ్ల అన్నదానాలు, విపత్తు సమయాలలో ఆపన్న హస్తాలు అందజేస్తున్న బ్రహ్మానందం ఈ అవార్డుకు సంపూర్ణ అర్హుడు అని అన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి తాను ఆదర్శ ప్రాయుడని కొని ఆడారు. అనంతరం తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన మంజునాథ ఫౌండేషన్ చైర్మన్ వ్యవస్థాపకులు కీసర మంజుల గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మదర్ తెరిసా స్ఫూర్తితో కొనసాగుతున్న ఈ సంస్థ మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని బ్రహ్మానందం ఆకాంక్షించారు.

# జనగాం జిల్లా పేరు మార్పు 30 ఏళ్ల ఉద్యమ ఫలితం

- సర్దార్ పాపన్న గౌడ్ జిల్లాగా మారడం బడుగు బలహీన వర్గాలకు దక్కిన గుర్తింపు
- ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన అంబాల నారాయణ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా గా నామకరణం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ జిల్లా లో తాను పుట్టిన గౌడ బిడ్డ గా తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.పాపన్న జిల్లా నామకరణం కోసం గత 30 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు చేశాము అని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం తమ డిమాండ్ ను, ఉద్యమాలను గుర్తించి జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టడం అంటే ఇది బడుగు బలహీన వర్గాలకు దక్కిన గౌరవంగా



భావిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బడుగు బలహీన వర్గాలు ఎంతో ఋణ పడి ఉంటాయని చెప్పారు. అన్నీ బహుజన కులాల తరువున , గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ తరువున ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అంబాల నారాయణ గౌడ్ ప్రకటన లో పేర్కొన్నారు.....

# కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కన్ఫ్యూజన్ పార్టీ : చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, 20 మే 2024: 6 వ విడతలో ఎన్నికలు జరగబోయే దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంటు ప్రజలు అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం లేకుండా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వైపు పార్టీలకు అతీతంగా మొగ్గు చూపారు. డిపాజిట్లు రాని అసెంబ్లీలలో ఇప్పుడు భారీ మెజారిటీ వస్తుంది. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 31% దళితులు ఉన్న రాయ్ బరేలిలో అవకాశం ఇవ్వకుండా గాంధీ కుటుంబానికి రిజర్వ్ చేసుకున్నారు. లిక్కర్ స్కామ్ లో ప్రమేయం ఉన్న కల్వకుంట్ల కవితను అరెస్టు చేయమని అరిచి గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అదే లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గారికి మద్దతు ఇవ్వడం హాస్యాస్పదం అని అన్నారు. దేశ రాజధాని ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.

# కాంగ్రెస్ నాయకులు రోహిన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సీనియర్ నాయకులు రామన్ గౌడ్ తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి పూలబోకెను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ.... రోహిన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని తెలిపారు. యువకుడు ,ఉత్సాహవంతుడు, అనుభవజ్ఞుడైన సీనియర్ నాయకుడిగా గత ఎన్నికల్లో తన పోరాటం అనిర్వచనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితులుగా ఉన్న రోహిన్ రెడ్డి ఖైరతాబాద్ జిల్లా ను అభివృద్ధి కార్యక్రమాలతో అగ్రస్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. తన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో హిమాయత్ నగర్ డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలో నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, మహేష్, జాకీ, జైపాల్, జగదీష్ ,అభిషేక్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# ఆల్కహాల్‌ను ఆల్కహాల్ అని గుర్తించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్న ఐఎస్ డబ్ల్యుఏఐ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆల్కహాల్ వినియోగం చుట్టూ ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నంలో, ప్రీమియం ఆల్కోబెవ్ సెక్టార్ యొక్క అత్యున్నత సంస్థ అయిన ఇంటర్నేషనల్ స్పిరిట్స్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్ డబ్ల్యుఏఐ) భారతదేశంలో ఏకరీతి ఆల్కహాల్ మార్గదర్శకాల కోసం గట్టిగా వాదిస్తోంది. ఆల్కహాల్ ను దాని రూపంతో సంబంధం లేకుండా ఆల్కహాల్ అని గుర్తించాల్సిన అవసరాన్ని ఐఎస్ డబ్ల్యుఏఐ నొక్కి చెబుతుంది. వినియోగదారులలో ప్రబలంగా ఉన్న దురభిప్రాయాన్ని ఎత్తిచూపుతూ, ఐఎస్ డబ్ల్యుఏఐ సీఈఓ నీతా కపూర్ మాట్లాడుతూ బీర్ లేదా వైన్ కంటే స్వాభావికంగా డిస్టిల్డ్ స్పిరిట్లు స్ట్రాంగ్ ఎక్కువ మత్తు



ను కలిగిస్తాయని నమ్ముతారు. కానీ వాస్తవం వేరు. ఆల్కహాల్ ఉన్న అన్ని పానీయాలలో ఆల్కహాల్ ఒకే విధంగా ఉంటుంది. శరీరంపై అదే ప్రభావాన్ని కలిగిస్తుంది. ఆల్కహాల్ మితంగా ఉండటం అంటూ లేదు, అది ఒక అభ్యాసం మాత్రమే అని అన్నారు. వినియోగదారులు బీర్ లేదా వైన్ తాగడం వల్ల కలిగే ప్రభావాలను తక్కువగా అంచనా వేస్తే, ఇది హానికర మైన వినియోగానికి దారి తీస్తుంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపే విధానాలు మరియు నిబంధనల ద్వారా ఈ అపోహను బలపరుస్తున్నాయి అని ఆమె వెల్లడించారు. ఆమెనే మాట్లాడుతూ మద్యం ఎంత సేవిస్తున్నారనేది ముఖ్యం మరియు ఏ రకమైన ఆల్కహాల్ సేవిస్తున్నారన్నది కాదు.. అని అన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేసిన టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను టి.ఎన్.జి.వోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్),కేంద్ర సంఘం నాయకులు కస్తూరి వెంకట్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నగర శాఖ ఉపాధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌లు మర్యాద పూర్వకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కనుకల్సి ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రంను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగులకు రావల్సిన నాలుగు డి.ఏ. బకాయిల్లో ఒక డి.ఏ. ను విడుదల చేయాలని, పి.ఆర్.సి.,మెల్త్ కార్డ్స్,సి.పి.ఎస్. రద్దు,,ఇతర ముఖ్య అంశాలపై చర్చించారని వారు చెప్పారు. అందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని, అతి త్వరలో ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన తెలియజేసినట్లు వారు తెలిపారు.

# హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.సి. రోహిన్‌రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా సెంట్రల్ అధ్యక్షులు డి.సి.సి. డా. సి. రోహిన్‌రెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ ప్రత్యేకంగా ఆయన నివాసానికివెళ్ళి,రోహిన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,జన్మదినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్

1POINT™

BUSINESS PROCESS PARTNERS

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్. దేశంలోని ప్రముఖ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ కంపెనీ, మార్చి 31, 2024తో ముగిసే క్యూ4 త్రైమాసిక – 24 ఫలితాలను ప్రకటించింది. 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికంలో, ఆదాయాలు రూ. 53.29 కోట్లు, సంవత్సరానికి 37.62% వృద్ధి నీ సాధించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. కంపెనీ గత త్రైమాసికంలో ఐటి క్యూబ్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి అనేక వ్యాపార నవీకరణలను ప్రకటించింది. ఫిబ్రవరి 22న కొనుగోలు చేయడం, ఉత్పాదకతను పెంచడానికి గామిఫికేషన్ ద్వారా నడిచే పనితీరు నిర్వహణ, కార్యాచరణ సామర్థ్యం మరియు నిర్గమాంశను మెరుగుపరచడానికి , మరియు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ యొక్క ఇన్ఫ్యూషన్, సేవా సమర్పణను విస్తృతం చేయడానికి మెరుగైన మార్జిన్ మరియు ఇప్పటికే ఉన్న ఖాతా మైనింగ్తో అదనపు కొత్త ఖాతాలు. ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ . అక్షయ్ ఛబ్రా మాట్లాడుతూ, సంఖ్యల పరంగా అత్యుత్తమ సంవత్సరాల్లో ఒకటిగా ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నామని తెలిపారు.

# బీఎన్ఐ గెలాక్సీకి బెస్ట్ చాప్టర్ అవార్డు

**- సినీ నటి క్రాంతి బలివాడ చేతుల మీదుగా అందజేత**





హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీఎన్ఐ గెలాక్సీ 'బెస్ట్ చాప్టర్ అవార్డు'ను అందుకుంది. బీఎన్ఐ హైదరాబాద్ రీజియన్ లో ప్రామిసింగ్ చాప్టర్ బీఎన్ఐ గెలాక్సీ. బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ లో నిర్వహించిన వేడుకల్లో బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ జీ సతీష్ కుమార్ కు రేస్ గుర్రం, సలార్ ఫేమ్ నటి క్రాంతి బలివాడ్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎన్ఐ వేడుకలలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. మీలో ప్రతి ఒక్కరూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఇది అంత సులభమైన ప్రయాణం కాదన్నారు. దీనికి అంకితభావం, నిబద్ధత, పట్టుదల అవసరమన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అది తెచ్చే సంతృప్తి అపారమైనదన్నారు. భారతదేశ వృద్ధిలో భాగం కావడం, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు వర్ధమాన వ్యాపారవేత్తనని, కానీ విధి నన్ను టాలీవుడ్‌కి నడిపించిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరిన్ని విజయాల కోసం కృషి చేయడానికి ఇది స్ఫూర్తిని ఇస్తుందన్నారు. గ్రూపు ఐకమత్యంతో ముందుకు వెళ్లడానికి, వ్యాపారాలను తదుపరి స్థాయికి తీసుకు వెళ్లడానికి ఇది ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. నాలుగేళ్ల నుంచి ఈ బీఎన్ఐ గెలాక్సీ నడుస్తుందన్నారు. ఇందులో యాభై మంది వ్యాపారులు నెట్‌వర్కింగ్ కార్యక్రమాల ద్వారా తమ వ్యాపారాలకు సహకరించుకుంటున్నారని తెలిపారు.

పదిహేను వేల రెఫరల్‌లను మార్పిడి చేసుకున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ బీఎన్ఐ గెలాక్సీ బీఎన్ఐ హైదరాబాద్‌లో మెరుస్తున్న ఒక నక్షత్రం అన్నారు. ఈ గ్రూప్ సభ్యుల అంకితభావం విశేషమైన విజయాలకు పేరుగాంచిందన్నారు. ఈ అవార్డు సభ్యుల కృషి, సహకారానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో  తదితరులు పాల్గొన్నారు. బీఎన్ఐ గురించిబీఎన్ఐ 39 సంవత్సరాల క్రితం ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, బిజినెస్ రెఫరల్ ఆర్గనైజేషన్. 79 దేశాలలో 3.25 లక్షల మంది సభ్యులను కలిగి ఉంది. గత 12 నెలల్లో సభ్యుల నుంచి 14.06 మిలియన్ల సిఫార్సులు జరిగాయి. గీవార్స్ గెయిన్ అనేది బీఎన్ఐ సభ్యుల కాన్సెప్ట్. ఇది నెట్‌వర్క్ చేయడానికి, సహకరించడానికి ముఖ్యంగా వ్యాపార సిఫార్సులకు అవకాశం కల్పిస్తుంది. బీఎన్ఐ భారతదేశంలో 19 సంవత్సరాలు క్రితం ఏర్పాటైంది. దేశంలోని 130 నగరాల్లో 58651 మంది సభ్యులను కలిగి ఉంది. బీఎన్ఐ హైదరాబాద్ 11 సంవత్సరాల క్రితం ఏర్పాటైంది. ఇది మూడు వేల మెంబర్‌షిప్‌కు చేరువలో ఉంది. హైదరాబాద్ ప్రాంతం వృద్ధి అసాధారణంగా ఉంది. బీఎన్ఐ ద్వారా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలుగా గుర్తించబడింది.



ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డా. రోహిన్ రెడ్డి  పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు గజమాలావేసి  శుభాకాంక్షలు తెలిపిన. సోమాజీగూడ డివిజన్ ప్రెసిడెంట్.నారికేళ నరేష్ కుమార్.శ్రీనివాస్ యాదవ్.గొ ల్లల రాజు.దినేష్.సుభాష్.కాంగస్ పార్టీ కార్యకర్తలు ఖైరతాబాద్,మేజర్ న్యూస్:

### నేడు హయత్ నగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రాంతంలో  సూచించిన కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ఆల్ ఇండియా రేడియో ఫీడర్ 33/11 ఆటోనగర్ నుండి 08:00 నుండి 13:00 గంటల వరకు విద్యుత్ ఉండదు. 33/11 హయత్‌నగర్ నుండి వెలువడే 11 లెక్చర్స్ కాలనీ ఫీడర్) 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు కవర్ చేయబడిన ప్రాంతాలు: లెక్చర్స్ కాలనీ, వినాయక్ నగర్ బి) 11:00 గంటల నుండి 13:00 గంటల వరకు కవర్ చేయబడిన ప్రాంతాలు:  కాలనీ, సూపర్‌వైజర్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ,  కాలనీ, వీరబద్ర కాలనీ  నగర్ నుండి మల్కాపూర్ వరకు జాతీయ రహదారి పనిని చేపట్టడానికి మరియు ఫీడర్ నిర్వహణ పనులను చేపట్టడానికి విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు తెలిపారు.

# పిల్లలలో కంటి క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

**- అవగాహన, నిధుల సేకరణకు వైటథాన్ రన్ నిర్వహణ - ఈ రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వినీత్**









హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లలలో కంటి క్యాన్సర్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పిల్లలలో రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) పై నిర్వహించిన 'వైటథాన్ రన్‌ను గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ జెండా ఊపి ప్రారంభించారు. 'వైటథాన్ రన్ ఇది ఆరో ఎడిషన్. ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం ప్రారంభమవుతుంది. ఏడు రోజులపాటు జరుగుతుంది. ఈ రన్ ద్వారా సేకరించిన నిధులతో రెటినోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికి, పరిశోధనకు వినియోగిస్తారు. ఈ సందర్భంగా వినీత్ మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా రోగులకు సహాయం చేసే ఉదాత్తమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దీని ద్వారా సేకరించిన నిధులు చికిత్స ఖర్చును భరించలేని రోగులకు ఉచితంగా చికిత్స అందించడానికి ఉపయోగించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ క్యాన్సర్ హెడ్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ 'రెటినోబ్లాస్టోమా' కంటి క్యాన్సర్‌పై అవగాహన కోసం ఈ రన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లల కళ్లలో కనిపించే వైట్ రిఫ్లెక్స్ కంటి క్యాన్సర్ సంకేతం కావచ్చున్నారు. రిఫ్లెక్స్ ఉన్న పిల్లలను వెంటనే కంటి స్క్రీనింగ్ కోసం తీసుకెళ్లాలన్నారు. రెటీనాలో కణితి ఏర్పడటం ఈ వైట్ రిఫ్లెక్స్‌కు దారి తీస్తుందన్నారు. ప్రారంభ దశలో రెటినోబ్లాస్టోమాను గుర్తించడం చాలా కీలకమన్నారు. ఎందుకంటే, ఇది దృష్టిని, కంటిని సంరక్షించడంలోనూ ప్రాణాలను రక్షించడంలోనూ సహాయపడుతుందని తెలిపారు. రెటినోబ్లాస్టోమా వంశపారంపర్యంగా వస్తుందన్నారు. ఆయా కుటుంబాలలో తరువాతి తరం పరీక్షలు చేయించుకోవాలన్నారు. రెటినోబ్లాస్టోమా అనేది అరుదైన కంటి క్యాన్సర్ అన్నారు. ఇది ప్రధానంగా మూడేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. చికిత్సలో సాధారణంగా అనేక ఖరీదైన విధానాలు, శస్త్రచికిత్సలు ఉన్నాయని చెప్పారు. అనేక నెలల పాటు నిశిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. గత దశాబ్దంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 2500 పైగా రోగులకు చికిత్స చేసిందన్నారు. వీరిలో 60 నుంచి 65 శాతం మంది రోగులకు ఉచితంగా చికిత్స అందించామన్నారు. ప్రతి సంవత్సర రెటినోబ్లాస్టోమాతో బాధపడే 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తుందన్నారు. వీటిలో 40 శాతం తరువాతి దశలలో.. 10 శాతం చివరి దశలో ఉన్నాయన్నారు. ముందుగా గుర్తించడం, చికిత్స చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ కంటి క్యాన్సర్ లేదా రెటినోబ్లాస్టోమా అనేది అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఆరేళ్ల పిల్లల వరకు కనిపించే విషయమన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో 90 శాతం మందికి నయమయ్యే అవ కాశం ఉందన్నారు. అయి తే, ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స పొందడం చాలా అవసరమన్నారు. ఈ రన్లో 2200 మంది పాల్గొన్నారు. వైటథాన్: వైటథాన్ పిల్లల లో ప్రాణ మరియు దృ ష్టి హాని కలిగించే కంటి కాన్సర్  రెటినోబ్లాస్టామా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్విపిఇఐ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. సత్వరంగా చికిత్స చేస్తే కాన్సరును నయం చేయవచ్చు కాబట్టి కార్యక్రమం త్వరిత గుర్తింపు ప్రాధాన్యతను ఎత్తి చూపుతుంది. పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం రెటినోబ్లాస్టామా ముఖ్య లక్షణం. దీనికి తక్షణ వైద్య సహాయం అవసరం. పిల్లల కళ్ళపై కాంతిని ప్రకాశింప జేసినవుడు, ముఖ్యంగా ఫ్లాష్ తో ఫోటోలు తీసినప్పుడు వారి కనుపాపలో (వెనుకభాగం) కనబడే తెల్లని లేదా పసుపుపచ్చని-తెల్లని మెరుపే తెల్లని ప్రతిబింబం. అల్ప దృష్టి, కంటి ఎరుపుదనం మరియు మెల్లకన్ను వంటివి ఇతర లక్షణాలు.    మద్దతు, పాల్గొనడం  వైటథాన్ విజ యానికి సమాజం, స్పాన్సర్లు, స్వచ్ఛంద కార్యకర్తల అఖండ భాగస్వామ్యం మద్దతు

## పంజాగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అనుమానాస్పద పరిస్థితిలో వ్యక్తి మరణించిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చేసుకోండి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పంజాగుట్టలోని జాయ్ అలుకాస్ బంగారు ఆభరణాలు వద్ద ఆదివారం రోడ్డుమీద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడం గుర్తించిన షావు లో పనిచేసే డ్రైవర్ గుర్తించి  పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా ఆ వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చనిపోయిన వ్యక్తి  ఆ షావు  పరిసర ప్రాంతాల్లో గత కొద్ది సంవత్సరాల నుంచి భిక్షాటన చేస్తూ జీవనం చేస్తున్న వ్యక్తి గా స్థానికులు గుర్తించారు. వ్యక్తి శరీరంపై ఎలాంటి గాయాలు లేనప్పటికీ అతను ఎలా చనిపోయాడు అనే విషయం లో వివరాలు తెలుసుకునేందుకు మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించినట్టు పోలీసు లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి గురించి మరిన్ని వివరాలు తెలిస్తే తమకు తెలియజేయాలని దర్యాప్తు అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టు 'రాయప్రోలు'కు ఘన సన్మానం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాధన సాహితీస్రవంతి,స్వాతంత్రసమరయోధుడు .పాత్రికేయుడు మాదల వీరభద్రరావు స్మారక సమితి,శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మాదల 105వ జయంతి సభ త్యాగరాయగానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతికరంగం సీనియర్ జర్నలిస్టు  రాయప్రోలు వేంకట రమణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తి,సాధన నరసింహాచార్య, రాజేంద్రప్రసాద్, సీతారామచంద్రరావు, కీర్తిపురస్కార గ్రహీత మానస సంస్థ రఘుశ్రీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు అదనపు ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించిన ఎస్.అనసూయ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు ఎఫ్.ఎ.సి ప్రిన్సిపాల్‌గా ఎస్. అనసూయ నేడు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎస్.అనసూయ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్‌లో రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ అయినటువంటిజి. మాధవి విదేశీ పర్యటనకు వెళ్లినందున జూలై 10వ తారీకు 2024 వరకు ఎస్.అనసూయకు అదనపు బాధ్యతలు అప్పగించారు ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆర్జెడి మల్టీజోన్ 2 వారి ఆదేశములతో నేడు అదనపు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు బగవేణి నరసింహులు, కొత్త గా వచ్చిన ప్రిన్సిపాల్ ఎస్ అనసూయ కుచార్జ్ అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులు భగవేని నర్సింహులు అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డి.సైదులు జిల్లా ఇంటర్ విద్య కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.ఏ నిరంజన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ జూలురి ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, సబార్డినేట్ బాలేశ్వరమ్మ పాల్గొని నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన నూతన ప్రిన్సిపాల్ నుశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రూ.1.10 లక్షలు ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని బోయలగూడెం గ్రామానికి చెందిన బి.చిన్నాన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1.10లక్షల మంజూరయ్యాయి. ఇందుకు ఇందుకు సంబంధించి ఎల్ఓసి లెటర్ ను హైదరాబాద్ లో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బాధితుడికి ఎల్వోసీ కాఫీ అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన నేరటి చిరంజీవి కి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 2.50 వేలు ఎల్ వో సి కాపీని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండ సీఎం సహాయ నిధి అని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, షాన్వాజ్ ఖాన్, రామ్ పర్వతాలు, దామోదర్ రెడ్డి, చిన్న ఆంజనేయులు, చెన్నకేశవులు, శివకృష్ణ, దున్న సురేష్, పరశురాములు తదితరులు ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్తగా ఏర్పాటైన ఉండవెల్లి, కేటి దొడ్డి, ఎర్రవల్లి మండలాలలో పి హెచ్ సిల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు భవనాలలో కొనసాగుతున్న సబ్ సెంటర్ల వివరాలు కూడా తెలియ పరిచినట్లయితే, కొత్త భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న రాష్ట్ర, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన టీబి, లెప్రసీ, మలేరియా, ఎయిడ్స్, ఇమ్యునైజేషన్, మాత శిశు సంరక్షణ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల చేపడుతున్న చర్యలపై వైద్య అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు,స్కానింగ్ సెంటర్లు, తదితర రిజిస్ట్రేషన్ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ శశికళ, ఉప వైద్యాధికారి సిద్దప్ప, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడచిపోకుండ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం గోపాల్ పేట లోని ఐ.కే.పి, సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యం పై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అంకూర్ గ్రామపంచాయతీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అంకూర్ గ్రామపంచాయతీని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ సంగ్వాన్ సోమవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెగ్రిగేషన్ షెడ్,క్రిమిటోరియంలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న జిపి రికార్డులను అప్డేట్ చేసుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, డిఎల్పిఓ రఘునాథరెడ్డి, ఎంపీఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## వానొస్తే వచ్చిపోవుడు కష్టమే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వర్షం పడిందంటే కొన్ని గ్రామాలకు వెళ్లాలన్న.. అక్కడి నుండి రావాలన్నా చాలా కష్టంగా ఉంటుంది. అలాంటి పరిస్థితి ప్రస్తుతం జడ్చర్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు. జడ్చర్ల నుండి ఆలూరు గ్రామానికీ వెళ్లే మార్గంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఉంది. ఇది రైల్వే 100 బ్రిడ్జి కావడం వల్ల వర్షం వచ్చిన ప్రతిసారి నీళ్లతో నిండిపోతుంది. దీంతో వర్షం వచ్చిన చాలాసేపటి వరకు రాకపోకలు స్తంభించిపోతాయి. ఉన్నతాధికారులు ఈ ఇబ్బందికర పరిస్తితులు అర్థం చేసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన అద్యక్షులు ఆకుల చంద్రమౌళి, గ్రామస్తులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456